# ఆరోగ్య "యోగా"ం

## -సకలరోగాలకు రుగ్మతలకు పరిష్కారం -నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం




**హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త:** "పంచేంద్రియాం నయనం ప్రధానం" అంటే పంచేంద్రియాలలో కళ్లు అతిముఖ్యమైనవని అర్థం. ఒక అవయాన్ని ప్రస్తావించేటప్పుడు చెప్పే సూక్తి ఇది. కానీ మనిషి ఆరోగ్యవంతమైన జీవన గమనానికి అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి. అలా చేయాలంటే సర్వోత్తమమైన మార్గమే యోగా. రోజూ గంటపాటు దీనిని ఆచరించిన వారికి జీవితంలో ఆరోగ్యయోగం లభిస్తుంది. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

**యోగా దినోత్సవ నేపథ్యం...**

యోగా ఒక ఆరోగ్యప్రసాదిని అని భారతదేశంలో ఐదువేల ఏళ్లక్రితమే గుర్తించి, ఆసనాలు, సూర్యనమస్కారాలను ఆచరించారు. దీని ప్రాధాన్యత గుర్తించిన భారత ప్రభుత్వం. ప్రపంచవ్యాప్తంగా చేయాలనే ఉద్ధేశ్యంతో 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదన పెట్టింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో దానికి ఆమోదం లభించింది. జూన్ 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో దీనిని ఆచరిస్తున్నారు. ముఖ్యంగా భారత దేశంలో యోగాకు విస్తృతమైన ఆదరణ ఉంది. దేశవ్యాప్తంగా ఈరోజున అవగాహన కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, సిద్ధమవుతున్నాయి.

**ఎన్నో ఆసనాలు..**

యోగాలో 87లక్షల రకాల ఆసనాలు,ప్రక్రియలు ఉన్నాయని.. కాలక్రమంలో అవి 27రకాలుగా రూపొందాయని యోగా నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పాదహస్తాయనం, వక్రాసనం, త్రికోణ ఆసనం, వృత్తత్రికోణ ఆసనం, భుజంగ ఆసనం, సెలభ ఆసనం, ధనుర్ ఆసనం, ఉత్తానపద ఆసనం, పవన యుక్త ఆసనం, చక్రాసనం, సర్వాంద ఆసనం, మత్స్యాసనం, పద్మాసనం, వజ్రపాసనం, ఊస్ట్రాసనం, సంపూర్ణ మత్స్యేంద్ర ఆసనం ఉన్నాయి. ప్రాణాయామం విభాగంలో తపాలభాతి, అనులోమ,విలోమ ప్రాణాయానం, భ్రమరీ ప్రాణాయామం, సీతలీ ప్రాణాయామం, సీతలీ, సీత్కారీ, సదాంత, సూర్యభేద యామం ఉన్నాయి. ఇవికాక సూర్యనమస్కారాలు ఉన్నాయి. ఒక్కో ఆసనం ఒక్కో అవయవంలో కదలికలను తెస్తూ మనిషి ఆరోగ్యవంత జీవనానికి దోహదం చేస్తాయి.

**రోజుకో గంట...జీవితం ఆరోగ్యపంట**

రోజురోజుకూ మనిషి యాంత్రిక జీవనయానంలో పడి అనారోగ్యాలకు గురవుతునాన్నడు. అతిపిన్న వయస్సులో గుండెపోటు, క్యాన్సర్, షుగర్, ఆస్తమా, జీర్ణకోశ, శ్వాసకోశ, కండరాల నొప్పి, థైరాయిడ్ వంటి రోగాల భారిన పడుతున్నాడు. ప్రతి మనిషి ఓగంట యోగాను ఆచరిస్తే జీవితాంతం ఆరోగ్యంతో జీవించవచ్చని యోగా నిపుణులు చెబుతున్నారు. ఒక్కో రోగానికి ఒక్కో ఆసనం యోగాలో ఉన్నాయని ఈ ఆసనాలు వల్ల పంచేంద్రియాలు, జీర్ణ, శ్వాస, రక్త ప్రసరణ వ్యవస్థలు అదుపులో ఉంటాయని అంటున్నారు. యోగాతో ఆరోగ్యంతోపాటు మానసిక రుగ్మతలను కూడా అదపులో ఉంచుకునే అవకాశాలు ఉన్నాయని, నిత్యం యోగా సాధనతో మనోనిబ్బరాన్ని నింపుకొని మానసిక ఒత్తిడిని తట్టుకుని, ప్రశాంతంగా ఉండే అవకాశం ఉందని యోగాను ఆచరిస్తున్న వారు వివరిస్తున్నారు.

**ఉపాధి"యోగా"**

ఇప్పుడు యోగా ఆరోగ్య ప్రధాయినిగానే కాకుండా ఉపాధి యోగం కల్పించే అవకాశంగా మారింది. ప్రపంచంతోపాటు దేశంలో యోగా పట్ల విస్తృత ఆదరణ పెరుగుతన్న నేపథ్యంలో యోగా గురువుల అవసరం ఏర్పడుతోంది. విద్యాసంస్థల్లో బోధన ఒత్తిడిని విద్యార్థులు తట్టుకునేందుకు యోగా సాధన చేయించేందుకు ఆయా సంస్థలు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈనేపథ్యంలో యోగా నేర్పించే వారి అవసరం ఏర్పడుతుంది. యోగా సాధన కేంద్రాలను కూడా పట్టణ ప్రాంతాల్లో విస్తృంతంగా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్‌లో సుమారు 200పైగా యోగా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో యోగా నిపుణులకు ఉపాధి అవకాశాలు మెండుగా పెరుగుతున్నాయి. అంతేకాకుండా దేశంలోని పలు యూనివర్సీటీలు యోగా కోర్సును ప్రవేశపెడుతున్నాయి.

హైదరాబాద్ వార్త



## సికింద్రాబాద్ మెట్టుగూడలో రైలు బోగీలకు మంటలు

### -ఆగివున్న రెండు బోగీలు దగ్ధం


బోగీలకు అంటుకున్న మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

**తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ మెట్టుగూడలో నిలిపి ఉంచిన రైల్ స్పేర్ కోచ్(బోగీలు) లో మంటలు చెలరేగాయి. గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో రెండు బోగీల నుంచి భారీగా మంటలు, దటమైన పొగ వ్యాపించింది. దీంతో మెయింటనెన్స్ సిబ్బంది వెంటనే అప్రమత్తమైన రైల్వే ఉన్నాతాధికారులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. 11.30 వరకు ఫైర్ సిబ్బంది,రైల్వే సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాని కోచ్‌లు అప్పటికే కాలిబూడిదయ్యాయి. కోచ్ మెయింటనెన్స్ కోసం వాషింగ్ లైన్లో నిలిచి ఉన్న ప్యాంట్రీ కోచ్‌లో అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. ఒక బోగి నుంచి మరో బోగిలోకి మంటలు వ్యాప్తించడంతో పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడ్డాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని మెట్టుగూడ ఆలుగడ్డ బావి వద్ద రైల్ నిలయం ప్రక్కనున్న రైల్వే బ్రిడ్జిపై స్పేర్ కోచ్‌లోఈ ఘటన జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంతో ఈ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. రైల్వే బ్రిడ్జిపై ఈ ఘటన జరుగడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ప్రయాణికులెవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరి ఇంకా ఏమైనా కరాణమా అనే కోణంలో అధికారులు ధర్యాప్తు చేపట్టారు.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అకస్మాత్తుగా మంటలు ఎలా అంటుకున్నాయనే విషయమై ఆరాతీస్తున్నారు.

**అగ్నిప్రమాదానికి గురైన ప్యాంట్రీ కార్ కోచ్‌ను సందర్శించిన జీఎం అరుణ్‌కుమార్ జైన్**

మెట్టుగూడ ఆలుగడ్డ బావి వద్ద జరిగిన బోగీల అగ్నిప్రమాద ఘటన తెలుసుకున్న జీఎం అరుణ్ కుమార్ జైన్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన కోచ్ మెయింటనెన్స్ వాషింగ్ లైన్‌లో అగ్నికి గురైన ప్యాంట్రీ కార్ కోచ్‌ను జీఎం సందర్శించారు. అగ్నిప్రమాద సంఘటనకు సంబందించిన అంశాలపై సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డివిజనల్ అధికారులను జీఎం ఆదేశించారు. సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ జరిగిన ఘటనపై జీఎంకు వివరించారు.


బేగంపేట విమానాశ్రయం నుంచి నిర్వహించిన ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లు

# 24 గంటలు...ఐదు హత్యలు

### -నగరంలో వరుస హత్యల కలకలం
### -ఐదు హత్యలు, రెండు హత్యా యత్నాలు
### -అప్రమత్తమైన పోలీసులు



**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. కేవలం 24 గంటల్లో వ్యవధిలో భాగ్యనగరానికి రక్తపుమరకలు అంటాయి. వేరు వేరు ప్రాంతాల్లో వరుసగా 5 హత్యలు, 2 హత్యాప్రయత్నాలు జరిగాయి. స్థానికులు భయాందోళనలకు గరవ్వగా, ఘటనలు జరిగిన పోలీసు ఠాణాల్లో వరుస ఫిర్యాదులు అందాయి. దాంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఇవి హత్యలకు దారితీసిన ప్రతీకార దాడులుగా పోలీసుల వద్ద పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాచిగూడా, శాలిబండ, సికింద్రాబాద్ లోని అడ్డగుట్ట, ఆసిఫ్ నగర్, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఈ వరుస హత్యలు చోటు చేసుకున్నాయి. వివరాల్లోకి వెళ్తే, కాచిగూడాలో అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. కాచిగూడా రైల్వేట్రాక్ పై శవాన్ని చూసిన స్థానికులు ఆందోళన చెందారు. తల, మొండెం వేరు వేరుగా పడి ఉండడంతో తక్షణమే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్న పోలీసులు క్లూస్‌టీమ్ సాయంతో మృతదేహాన్ని పరిశీలించారు. చనిపోయినది ఓల్డ్ సిటీకి చెందిన ఖైజర్ అనే వ్యక్తిగా గుర్తించారు. మృతుడి ముఖం మీద, కంటి మీద, మోకాళ్ళ మీదా గాయాలున్నట్లు తెలిపారు. వెంటనే అతడి కుటుంబీకులకు సమాచరం అందించగా, వారు ఘటనా స్థలానికి వచ్చి భోరున విలపించారు. రైలు ఢీకొట్టడంతో గాయాలయ్యుంటాయని తొలుత ఆత్మహత్య కేసుగా భావించిన పోలీసులు, మృతుడి తండ్రి వాంగ్మూలంతో జరిగినది దారుణ హత్యగా అనుమానిస్తున్నారు. మృతుడి తండ్రి సోహైల్ మాట్లాడుతూ, తమ కొడుకు ఖైజర్ ఆత్మహత్య చేసుకునేంతగా కృంగిపోయి లేడనీ, ఎవరో చంపి తల నరికి రైల్వే ట్రాక్‌పై పడేశారని వాపోయారు. తెల్లవారురుఝామున 4:30కి నిద్ర లేచిన ఖైజర్, తన తల్లితో బయటకు వెళ్ళి వస్తానని చెప్పాడని, గంట తరువాత అతడి ఫోన్ స్విచ్ఆఫ్ రావడంతో ఇంటికొస్తాడనే ధీమాతోనే ఉన్నామని తెలిపారు. అనంతరం ఉదయం తాను ఆఫీసుకు వెళ్ళిపోగా, మధ్యాహ్నం తన చిన్న కొడుకు ఫోన్ చేసి ఖైజర్ ఇంకా రాలేదని చెప్పాడనీ, సాయంత్రమైనా తమ పెద్ద కొడుకు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందామని పేర్కొన్నారు. పోలీస్ కంప్లైంట్ ఇవ్వకుండా, ఖైజర్ వస్తాడనే నమ్మకంతో స్నేహితులు, బంధువుల ఇళ్ళలో వెతికామని చెప్పారు. అనంతరం తెలిసిన వారి సలహా మేరకు కాచిగూడాలో వెతుకుతుండగా, తమ కుమారుడి మృతదేహం లభించిందంటూ పోలీసుల నుంచి ఫోన్ వచ్చిందన్నారు. మహమ్మద్ నగర్ ప్రాంతంలో మహ్మదీయ మసీద్ వద్ద తన కొడుకుని ఎవరో హత్య చేసి ఉండవచ్చనీ, తనకి పలువురి మీద అనుమానాలున్నాయని మృతుడి తండ్రి పోలీసులకు వివరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు ఖైజర్ మృతికి గల కారణాలు ఏమై ఉంటాయనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

**ఇతర ప్రాంతాల్లో వరుస దాడులు:**

పాతబస్తీ శాలిబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిమ్రా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ యజమాని రఫీక్ షిమ్లాన్(40) హత్యకు గురయ్యాడు. కాలాపత్తర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు రౌడీషీటర్లు ఈ హత్య చేసినట్లు తెలుస్తోంది. నిందితులను అసద్(30), అన్వర్(40)లుగా పోలీసులు గుర్తించారు. వీరు దాడి చేయడంతో మరో ముగ్గురు గాయపడగా రఫీక్ మృతి చెందాడు. ఘటన అనంతరం నిందితులు పరారయ్యారు. ఈ దాడిలో గాయపడ్డ వజీద్, ఫక్రుద్దీన్‌లను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తీస్కెళ్ళారు. అలాగే అసిఫ్ నగర్‌లో ఆలీ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చారు. అంతే కాకుండా సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని భరత్‌నగర్ ప్రాంతంలో అజార్ అనే రౌడీషీటర్‌ను ప్రత్యర్థులు దాడి చేసి దారుణంగా హత్య చేశారు. మరోపక్క అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త ఉదంతం బయటపడింది. సికింద్రాబాద్‌లోని తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అడ్డగుట్ట ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. రోజా(31) అనే మహిళపై అనుమానంతో ఆమె భర్త లక్ష్మణ్ (34) హతమార్చాడు. ఈ మేరకు పోలీసులు వివిధ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమేరాలు లేని కాలంలో పోలీసుల గస్తీ ముమ్మరంగా ఉండి నేర నియంత్రణ, శాంతి భద్రతల నిర్వహణ స్థిరంగా ఉండేదని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీసీ కెమేరాలు ఉన్నా గానీ, గతంలోలాగే నగరంలో రోడ్లపై విజబుల్ పోలీసింగ్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మారేడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### -విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎమ్మార్వో, గిర్దవార్, రికార్డ్ అసిస్టెంట్ సస్పెండ్


రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త:** ఉద్యోగులు జవాబుదారితనంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధులపట్ల నిర్లక్ష్యం చేసే ఉద్యోగులకు చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి హెచ్చరించారు. ఈమేరకు గురువారం మారేడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కార్యాలయంలోని అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విధులు ,రికార్డులు సక్రమంగా నిర్వహించని కారణంగా తహసీల్దార్ పద్మ సుందరి, గిర్దవర్ పి.ప్రసన్న లక్ష్మీ, రికార్డు అసిస్టెంట్ ఎస్.రవిలను విధుల నుంచి సస్పెండ్ చేశారు. అంతకు ముందు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఎవరు ఎక్కడికి వెళ్ళారని తెలుసుకున్నారు. ఇన్వార్డ్ రిజిస్టర్‌ను పరిశీలించి ప్రతి దరఖాస్తును ఇన్వార్డ్ చేసి దరఖాస్తుపై డేట్ స్టాంప్ వేసి సంబంధిత సెక్షన్‌కు అందజేయాలని ఆదేశించారు. సంబంధిత సెక్షన్ల బాధ్యతగా, జబాబుదారితనంగా పనిచేసి దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్ని రిజిస్టర్లను ఎప్పుటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రజావాణి, ప్రజాదర్బార్, లోకాయుక్త, హ్యూమన్‌రైట్స్ కమిషన్, కోర్టు కేసుల రిజస్టర్ల నిర్వాహణతోపాటు నివేదికలను నిర్దేశించిన లక్ష్యంలోగా డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్ సింగ్ తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీకి వెళ్లిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్, జూన్ 20 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఈ నెల 4వ తేదీన జరిగిన ఫలితాల్లో కాంగ్రెసస్ ఎమ్మెల్యేగా శ్రీగణేష్ బారీ మెజార్టీతోవిజయం సాధించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని స్పీకర్ హాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి బారీ ర్యాలీతో తరలివెళ్ళారు. ముందుగా కంటోన్మెంట్ ప్రజలు ఆయురారోగ్యాలతో భాగుండాలని, కంటోన్మెంట్ అసెంబ్లీ రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపి దేవున్ని దర్శించుకొని తరలివెళ్ళారు.

## పాడైపోయిన మటన్‌తో బిర్యానీ..ఆల్ఫాహోటల్‌కు రూ.లక్ష జరిమానా



**హైదరాబాద్, జూన్ 20,ప్రభాతావార్త:** రెండురోజుల క్రితం సికింద్రాబాద్‌లోని ఆల్ఫాహోటల్‌లో ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను గురువారం వెల్లడించారు. హోటల్‌లో ఆహార భద్రతా ప్రమాణాలు పాటించట్లేదని పాడైపోయిన మటన్‌తో బిర్యానీ చేసినట్లు గుర్తించారు. ఫ్రిడ్జ్‌లో పెట్టిన ఆహారం వేడిచేసి ఇస్తున్నట్లు గుర్తించారు. అలాగే నాసిరకం వస్తువుల ఉపయోగంతో పాటు కిచెన్ దుర్గంధంగా ఉన్నట్లు చెప్పారు. డేట్,బ్యాచ్ నెంబర్ లేకుండా బ్రెడ్, ఐస్‌క్రీం ఉన్నాయని ఈనేపథ్యంలో నోటీసులు జారీ చేసి రూ. లక్ష జరిమానా విధించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## సంస్కృతి ,సాంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల ఉత్సవాలు

### -భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు
### -జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్


సమీక్షాలో మాట్లాడుతున్న కలెక్టర్ పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్, జిహెచ్‌ఎంసి ఇంచార్జ్ కమిషనర్ అమ్రపాలి తదితరులు

**హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త:** అషాఢమాసంలో నెలరోజులపాటు జరుపుకునే బోనాల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఆషాడమాసం బోనాలు జాతర ఉత్సవాలు 2024 జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జరపుకుంటున్న బోనాల ఉత్సవాలను గతంలో కంటే ఘనంగా జరిగేలా చూడాలని, భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆషాడమాస బోనాలు ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆధికారులకు ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 2400 దేవాలయాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని సూచించారు. దేవాలయాలకు ఇచ్చే చెక్కుల పంపిణీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని , ఈసారి దేవాలయాలకు ఇచ్చే డబ్బులు పెంచేవిధంగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సిఎం దృష్టికి తీసుకెళినట్లు తెలిపారు. నగరంలోని 28 ముఖ్య దేవాలయాలకు ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా జిహెచ్ఎంసి, ట్రాఫిక్, పోలీస్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని బోనాలు పూర్తయ్యేవరకు ఎవరుకూడా నిర్లక్ష్యం వహించదన్నారు. ఈసమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ,జిహెచ్ఎంసి ఇంచార్జ్ కమిషనర్ అమ్రపాలి, అడిషనల్ సిపి విక్రమ్‌సింగ్ మాన్, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్, డిఆర్వో వెంకటాచారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై న్యాయ విచారణ జరిపించాలి

### -కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి
### -ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లో సిపిఎం భారీ నిరసన ప్రదర్శన


గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో సిపిఎం హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** నీట్ పేపర్ లీకేజీపై న్యాయ విచారణ జరిపించాలని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనాన్ని వీడి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సిపిఎం హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిందది. కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతికబాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా సందర్బంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డీజీ. నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యురాలు కె.నాగలక్ష్మి, ఎం.దశరథ్ మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా లక్షలాది మంది మెడికల్ అడ్మిషన్‌ల కోసం ఎదురుచూసునతన్న విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ఈ పేపర్ లీక్ అయినందున తక్షణమే ఈ పరీక్షను రద్దు చేసిందని, ఈ పరీక్షపై తక్షణమే విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి అత్యున్నతమైన పరీక్షలు నిర్వహించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎ సంస్థ పూర్తి దాపరికంగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నీట్ పరీక్ష ఫలితాలు ప్రకటించాల్సిన తేదీ కంటే పది రోజుల ముందుగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు ప్రకటించడం ద్వారా తమ తమ తప్పిదాల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం కేంద్రం చేసిందని ఆరోపించారు. కొంతమంది విద్యార్థులకు సాంకేతిక కారణాలు అడ్డం పెటున్టకుని గ్రేస్ మార్కులు కలపడం కేంద్రం చేసిన అత్యంత తీవ్రమైన తప్పిదంగా వారు అభివర్ణించారు. పేపర్ లీకేజీపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని, లీకేజీకి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## పతకాలు సాధించిన అనిల్‌కుమార్‌కు అభినందనలు

**నేరెడ్‌మెట్ జూన్20 ప్రభాతవార్త:** పాన్ ఇండియా నేషనల్ మాస్టర్ అథెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మూడు బంగారు సాధించిన అంబోజు అనిల్ కుమార్‌ను గురువారం రాచకొండ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి నేరెడ్‌మెట్ వాయుపురిలోని కమీషనర్ కార్యాలయంలో అభినందించారు. గత ఏడాది ఫిబ్రవరి 22 నుండి 25వే తేదీల్లో థాయ్‌లాండ్‌లో జరిగిన 28వ ఏషియన్ మాస్టర్స్ అథెటిక్స్ చాంపియన్ షిప్-2024లో 45సంవల విభాగంలో 1బంగారు పతకం, 3 కాంస్య పథకాలు సాధించడం జరిగిందన్నారు. త్వరలో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అంబోజు అనిల్‌కుమార్‌కు పోలీసు శాఖ నుండి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐ సీహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట్ నియోజకవర్గంలోని గవర్నమెంట్ పోలీస్ బాయ్స్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల ఉన్న బాల బాలికలు నులిపురుగుల బారినపడే అవకాశం ఉంది కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, పిల్లలకు నులిపురుగుల వ్యాధి నివారణకు సబంధించిన ట్యాబ్లెట్ ఆల్బెండజోల్ ఇవ్వాలని తెలియజేశారు. ఈ ట్యాబ్లెట్ గవర్నమెంట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు ప్రతి ఒక్క మనిషి వ్యక్తిగత వికాసం గురించి ఆటలు ఆడడం, వ్యాయామాలు చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సమతుల్యమైన ఆహార నియమాలు పాటించడం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ పటేల్, డాక్టర్ హర్షిత, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక విప్లవ సాహిత్య రూపశిల్పి శ్రీశ్రీ

### -ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ.రాజాగోపాల్



గాయనీగాయకులను సత్కరిస్తున్న డాక్టర్ వీడీ.రాజాగోపాల్, కళావిఎస్.జనార్ధనమూర్తి, ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో వెలుగు కిరణంలా ప్రవేశించి, తెలుగు వారి నరాల్లో ప్రవహించిన మహాకవి శ్రీశ్రీ అని భూగర్భ గనుల శాఖ పూర్వ డైరెక్టర్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ. రాజాగోపాల్ అన్నారు. రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ప్రముఖ గాయనీ గాయకులచే 'నేను సైతం' పేరుతో శ్రీశ్రీ సినీ గీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్య ంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వీడీ.రాజాగోపాల్ హాజరవగా ఆత్మీయ అతిథిగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయనీ ఎం.వి.రమణకుమారి స్వరసారథ్యంలో జరిగే సినీ గీత విభావరిలో గాయనీ గాయకులు మంగళంపల్లి స్వర్ణ, పి.విజయకుమార్, ఖాసీమ్, ఐ.ప్రభాకరరావు, అంబాదాస్ తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## సమాజ అభ్యుదయానికి పత్రికలు తోడ్పాటు

### -మల్కాజిగిరి లోకసభ సభ్యుడు ఈటల రాజేందర్

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** సమాజ అభ్యుదయానికి పత్రికలు ఎంతో తోడ్పాటును అందిస్తాయని మల్కాజిగిరి లోకసభ సభ్యుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం ఆదర్శకిరణం మాసపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం పత్రిక నిర్వాహకుడు వంగాల బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అశ్విని సుబ్బారావు, పత్రిక ఎడిటర్ వంగాల బాలరాజ్‌గౌడ్, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇటువంటి పత్రికలు ఆయా కుల సంఘాల పురోభివృద్ధికి ఎంతగానో ఉపయోపడుతాయన్నారు.

## సాహితీ భాండాగారం ఆచార్య అనుమాండ్ల భూమయ్య

### -డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, కమలాకరశర్మ, వెంకటరెడ్డి, రమాదేవి, రఘురామ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూన్ 20 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య అనుమాండ్ల భూమయ్య విషయ పరిజ్ఞానం ఎనలేనిదని, ఆయన సాహితీ భాండాగారమని స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆచార్య సాగి కలమాకరశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, నెల్లుట్ల రమాదేవి, మద్దాళి రఘురామ్, రచయిత్రి ధూళిపాళ అరుణ తదితరులతో కలిసి ఆచార్య అనుమాండ్ భూమయ్య సాహిత్యావలోకనం గ్రంథాన్ని ఆవిష్కరించి భూమయ్యను ఘనంగా తొలిప్రతిని అందించారు. రచయిత్రి అరుణ నాలో ఉన్న సాహిత్యానురక్తిని, సాహిత్య రచనాశక్తిని, జిజ్ఞాసను గుర్తించి, ప్రోత్సహించి, సాహిత్య రచనా విధానంలో పథనిర్దేశం చేసిన గురుతుల్యులు భూమయ్యకు ఈ సాహిత్యావలోకనం గ్రంథాన్ని అంకితం చేశారు. ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఈ సాహిత్యావలోకనం గ్రంథం రచయిత్రి అరుణ శ్రద్ధ, జిజ్ఞాసల ప్రతిరూపమని, రచనా కళాకాంతుల మూటను స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని స్పందనలో తెలిపారు.



విద్యార్థులకు నులిపురుగుల మందులు వేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న



పిల్లలకు నులిపురుగుల మందు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ



విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



నూలిపురుగుల మందులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

## సకాలంలో నులిపురుగుల మాత్రలు వేసుకోవాలి

**అడ్డగుట్ట డివిజన్‌లో..**

**అడ్డగుట్ట,జూన్ 20 ప్రభాతవార్త:** చిన్నారులకు రక్తహీనత, జీర్ణ శక్తి పెరుగుదలకు సకాలంలో నులిపురుగుల మాత్రలు వేసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లోని ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న చిన్నారులకు కార్పొరేటర్ ప్రసన్న చేతుల మీదుగా చిన్న పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిశంకర్, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, హెడ్ మాస్టర్, పద్మవతిలు పాల్గొన్నారు.

**ముషీరాబాద్‌లో..**

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** నులి పురుగులను నివారించటం ద్వారా పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకుందామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరియు కవాడిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఆయన కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి నులిపురుగుల నివారణ టాబ్లెట్లు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి తండ్రులు తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ మందులు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, కార్యదర్శి సాయికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రాజశేఖర్‌గౌడ్, రఫీక్, బీజేపీ నాయకులు వెంకటేష్, ఏఎంహెచ్ఓ మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

**గోల్నాక డివిజన్‌లో...**

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం గోల్నాక డివిజన్‌లోని తులసిరామ్ నగర్ (లంక) ప్రభుత్వ పాఠశాలలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 1-19 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ వేయించాలని డాక్టర్లు, అధికారుల అదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా ఈ మాత్రలు వేయించాలని సూచించారు.

**వెంగళరావునగర్ డివిజన్‌లో..**

**యూసుఫ్‌గూడ, జూన్ 20, ప్రభాతవార్త :** జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్బెండాజోల్ టాబ్లెట్లను అందజేశారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో సాదారణంగా వర్షాకాలంలో నులి పురుగులు ఏర్పడుతాయని వీటి కారణంగా పిల్లల్లో మానసిక శారీరకంగా ఎదుగుదల లేకపోవడం అదేకాక రక్తహీనత ఏర్పడుతుందని ఈ టాబ్లెట్ వాడటం వలన ఈసమస్యలను నివారించవచ్చన్నారు.

**గాంధీనగర్ డివిజన్‌లో...**

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** పిల్లల్లో పోషక విలువలు పెంచడానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం పిల్లలకు నూలి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు శ్రీకాంత్, వివిస్టీ.రాజు, ఉమేశ్,సత్తిరెడ్డి, నర్సింహ, గణేష్, ప్రశాంత్, ఏఎన్ఎం అనిత, కృష్ణా, సిస్టర్ ఆశావర్కర్లు దుర్గా,స్వప్నా పాల్గొన్నారు.

**బేగంబజార్ పరిధిలో..**

**బేగంబజార్,జూన్ 20ప్రభాతవార్త:** చిన్నారులను నులిపురుగు నుంచి రక్షించేందుకు నివారణ మందులను వేయించుకోవాలని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ కోరారు. గురువారం గాంధీభవన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ నాంపల్లి హైస్కూల్‌లోఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్దీనీలకు కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మందులను వేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఉమేర్రా,శ్రీనివాస్‌యాదవ్, అమర్‌సింగ్,రామకృష్ణ,రేణు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణన...బిసి రిజ్వేషన్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

### -లేకుంటే జూలై 15న సెక్రటేరియట్ ముట్టడి : రాజారాం యాదవ్



భారతరాజ్యాంగం, రాహుల్‌గాంధీ హామీలను చూపుతున్న రాజారాంయాదవ్, కరుణాకర్ ,శారదాగౌడ్, దత్తాత్రేయ తదితరులు

**హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:** సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించకపోతే జూలై 15న సెక్రటేరియట్ ముట్టడిస్తామని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ కుల సంఘాలు, బిసి సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ..కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ..సమగ్ర కులగణన ,బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే మరోసారి బిసిల గొంతు కోయాలని చూస్తుందని ఆరోపించారు. అయితే సిఎం రేవంత్‌రెడ్డి దొడ్డిదారిన స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికలు నిర్వహించాలని కుట్రలు చేస్తున్నారని అందుకు ప్రైవేట్ వ్యక్తులతో హైకోర్టులో పిటిషన్ వేయించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.కావున యావత్ సమాజం ప్రభుత్వం చర్యలను అడ్డుకోవాలని రాజారాంయాదవ్ పిలుపునిచ్చారు. భావితరాల మనబిడ్డల భవిష్యత్ కోసం బిసి కులాలు, కులసంఘాలు ఒకతాటిపైకి వచ్చి జూలై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిసి హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కరుణాకర్ ముదిరాజ్, ఓయూ జేఏసీ చైర్మన్ ఎల్చల దత్తాత్రేయ , న్యాయవాది శారదాగౌడ్, టి.జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు మేకల కృష్ణ, రాజు ముదిరాజ్, అడ్వకేట్ జేఏసీ లొడంగి గోవర్ధన్, మహేష్‌గౌడ్, నరహరి, అశోక్‌పోశం తదితరులు పాల్గొన్నారు.

## దోమల్‌గూడలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ ఆకస్మిక తనిఖీ

### -కార్మికుల ఫేస్ రికగ్నిషన్ అటెండ్స్‌పరిశీలన



దోమల్‌గూడలో కార్మికుల ఫేస్ రికగ్నిషన్ హాజరు నమోదును పరిశీలిస్తున్న స్నేహ శబరీష్

**హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు ప్రకారంగా వేతనాలు చెల్లింపునకు అమలు చేస్తున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ ప్రక్రియను అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈమేరకు గురువారం దోమల్‌గూడ ఏరియా ఏవీ కాలేజీ వద్ద కవాడిగూడ ఎస్ఎఫ్ఏ పరిధిలో గల శానిటేషన్ బృందాల హాజరు నమోదును ఆకస్మికతంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఏ కింద నాలుగు బృందాలు పనిచేస్తున్నాయని ,ఒక్కో బృందంలో ఏడుమంది కార్మికులు ఉంటారని తెలిపారు. అందులో 20మంది కార్మికులు హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరయ్యారని, నలుగురు వీక్లీ ఆఫ్‌లో వెళ్లారని, ఒకరు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారన్నారు. ఈఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా లైవ్ ఇమేజ్‌తో రెండు నుంచి మూడు సెకండ్లలో ఫోటో క్యాప్చర్ హాజరు నమోదవుతుందని, కళ్లు బ్లింక్ చేయకుండా ఫోటో క్యాప్చర్ కాదని స్పష్టం చేశారు. లైవ్‌గా కాకుండా ఫోటోతో టైం అవుట్ అవుతుందని తెలిపారు. ఏప్రిల్ నుంచి జిహెచ్ఎంసి పరిధిలో ఈఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం అమలు చేస్తున్నామని ,ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పనిచేస్తుందన్నారు. ఈయాప్‌ద్వారా జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న 19700మంది శానిటేషన్ వర్కర్ల అటెండెన్స్ రోజూ ఉదయం ఉదయం5నుంచి 6గంటల లోపు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు

**చార్మినార్,జూన్ 20 ప్రభాతవార్త :** రానున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో పాతబస్తీలోని పలు దేవాలయాలకు చెందిన కమిటీల ప్రతినిధులు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వరంగా కలిసి వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో ఘనంగా సత్కరించారు. ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని గాజుల అంజయ్య కోరారు. పాతబస్తీలో జరగనున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొనాలని ముఖ్యమంత్రిని దేవాలయాల కమిటీల ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,ఉమ్మడిదేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య,ప్రతినిధులు పోటేల్ సదానంద్ యాదవ్,మధుసూధన్ గౌడ్,అలె భాస్కర్,మధుసూధన్ యాదవ్,దినేష్,హంసరాజ్, కైలాస్,వెంకటేష్,రాహుల్,అరవింద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ అధ్యక్ష కార్యదర్శులకు ఘనసన్మానం

**తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త :** టీఎన్‌జీవోస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మారేం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిముజీబ్ హుస్సేన్‌లను నగరంలోని టీఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ కార్యాలయంలో గురువారం ఓ.యూ ఎన్జీవోస్ అధ్యక్ష్యులు జ్ఞానేశ్వర్, ఓ.యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం ఓ.యూలో నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యల గురించి వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, భీమయ్య, అశోక్, భూమారావు, శంకర్ నాయక్, రాకేష్, ఓ.యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అక్బర్ బేగ్, రాజేష్, మల్లేష్, మెహతాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి : కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 20 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ, బృందావన్ కాలనీ,బాలాజీనగర్ కాల నీతో పాటు పలు బస్తీలో గురువారం స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.స్థానిక బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.బస్తీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలార్‌దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఈ నరసింహామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,వాటర్ వర్క్స్ మేనేజర్ జియా,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్దన్,బిజెపి నాయకులు రఘునాథ్, హనుమంతరెడ్డి, శేషి రెడ్డి,మధు, ఎన్నూ రవి,శంకర్‌రెడ్డి,తలారి చిన్న అడికె శివ శంకర్, నరసింహ,ప్రతూష్‌తో పాటు బస్తీ వాసులు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## యస్‌బిఐ రివార్డ్ పాయింట్ల పేరుతో మోసం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** యస్‌బీఐ బ్యాంకు యోనో యాప్ ఇచ్చే రివార్డ్ పాయంట్ల పేరుతో మోసానికి పాల్పడ్డారు సైబర్ నేరగాళ్ళు. రెండు లక్షల నగదు కాజేసి పత్తా లేకుండా పోయారు. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, నగరానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగిని(60)కి యస్‌బీఐ బ్యాంకు పేరుతో రివార్డ్ పాయంట్లకు సంబంధించిన సందేశం వచ్చింది. అందులో ఉన్న లింకు క్లిక్ చేస్తే యోనో యాప్‌లో రివార్డ్ పాయంట్లు జమవుతాయని ఆ సందేశంలో ఉంది. దాంతో బాధితురాలు ఆ లింకును తెరిచి వివరాలు నింపసాగింది. రివార్డ్ పాయంట్లు కావడంతో ఆమె బ్యాంక్ వివరాలు కూడా ఎంటర్ చేసింది. కానీ యోనో యాప్‌లో రివార్డు పాయంట్లు రాకపోగా, తన ఖాతా నుంచి మొత్తం రూ.2,43,800 గుర్తు తెలియని వ్యక్తి యస్‌బీఐ ఖాతాకు బదిలీ చేయబడినట్లు గుర్తించింది. అంతే కాకుండా ఆమె ఫోన్‌లో ఓటీపీని ఆటోఫిల్ ఆప్షన్ ఎనేబుల్ చేసుండడంతో, తన ప్రమేయం లేకుండానే డబ్బు దోచేశారు. దాంతో నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేశారు. బాధితురాలి డబ్బు తిరిగి రికవరీ చేసే కోణంలో దర్యాప్తు చేపట్టారు. అధికారిక ఎస్ఎంఎస్‌ల రూపంలో నకిలీ మెసేజ్‌లను వాడి సైబర్ నేరస్థులు వరుస మోసాలు, దోపిడీలు చేస్తున్న తరుణంలో ఖాతాదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సైబర్ పోలీసులు సూచిస్తున్నారు. బ్యాంకు నుంచి వచ్చిన ఎటువంటి మెసేజ్‌నైనా, అనుమానాస్పదంగా అనిపిస్తే దానిని ఓపెన్ చేయకుండా తొలగించాలని పేర్కొన్నారు. వీలైనంత వరకూ స్థానిక బ్యాంకు బ్రాంచికి వెళ్ళి మాత్రమే తమ లావాదేవీలు చేసుకోవాలని చెప్పారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే ఆలస్యం చేయకుండా మరుక్షణమే 1 9 3 0 కి ఫోన్ చేసి సమాచారం అందించడమే కాకుండా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, పోయిన డబ్బు రికవర్ అయ్యే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు.

## రౌడీషీటర్లు పెచ్చుమీరితే చట్టపరంగా చర్యలు తప్పవు

### -హెచ్చరించిన చిక్కడపల్లి సిఐ ఏరుకొండ సీతయ్య

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** రౌడీషీటర్లు పెచ్చుమీరితే చట్టపరంగా చర్యలు తప్పవని చిక్కడపల్లి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య హెచ్చరించారు. ఎక్కడి నుంచైనా రౌడీషీటర్లపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని, సత్ప్రవర్తనతో మెలగాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు. గురువారం పోలీసుస్టేషన్ పరిధిలో వివిస్టీ, నాగమయ్యకుంట ప్రాంతానికి చెందిన కూరగాయల వ్యాపారం నిర్వహించే డి.అశోక్ కుమారుడు డి.అశోక్(20)తో పాటు మిగతా రౌడీ షీటర్లకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య మాట్లాడుతూ రౌడీషీటర్లు రాబోయే పండుగల సందర్భంగా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా ముందుకు సాగుతామన్నారు. రౌడీషీటర్‌గా కేసు నమోదై ఉన్నవారు ఎక్కడికి వెళ్లినా, ఇళ్ళు మారినా పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఎక్కడైనా ఏ గొడవలో కూడా తలదూర్చకూడదంటూ హుకుం జారీ చేశారు. రౌడీషీటర్లుగా ఉంటే సమాజంలో చిన్నచూపు చూస్తారని, గొడవలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచిగా మెలగాలన్నారు. గొడవలు, రౌడీయిజం వలన కుటుంబానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. ఇప్పటికే లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉండేందుకు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఎవరైనా హద్దుమీరితే కఠినంగా వ్యవహరించక తప్పదని హెచ్చరించారు.

## మీర్‌పేట్‌లో చెయిన్ స్నాచర్ అరెస్టు..

### -చోరీ సొత్తు స్వాధీనం

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను టార్గెట్ చేసి చెయిన్ స్నాచింగ్ చేసిన ఒక నిందితుడిని మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ మేరకు నిందితుడి వద్ద నుండి 14 గ్రాములు బంగారు మంగళ సూత్రం గొలుసును, చోరీకి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్ స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం నెల్లూరు జిల్లా కొండాపూర్ మండలం గోటి గుండాల గ్రామం రామాలయం వీధికి చెందిన సర్వేపల్లి వినయ్ (24) బతుకుదెరువు నిమిత్తం నాలుగు సంవత్సరాల క్రితం హైదరాబాద్ బిఎన్‌రెడ్డినగర్‌కు కుటుంబ సమేతంగా వచ్చి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. కార్పెంటర్ పని చేసే అతను చెడు అలవాట్లకు బానిసై జల్సాల కోసం చోరీ చేయాలని నిర్ణయించుకొని ఈ నెల 10న సాయంత్రం 7 గ ంటలకు హస్తినాపురం టీచర్స్ కాలనీలో రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న విశ్వేశ్వరయ్య కాలనీ నివాసి అగుకుంబం పద్మ మెడలో నుండి బంగారు పుస్తెలతాడును తెంచుకొని మోటార్ సైకిల్‌పై పరారయ్యాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన క్రైం సిబ్బంది విచారణ జరిపి నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేశారు. ఈ మేరకు వినయ్‌ను రిమాండ్‌కు పంపి కేసును దరా ్యప్తు చేస్తున్నారు.

## అవినీతి అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరపాలి

### -టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేత సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీలో జరిగిన అవినీతి, అక్రమాలపై మంత్రుల తో పాటు అధికారులపై కూడా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో ఎంతో మంది అధికారులు అవకతవకలకు పాల్పడి, ఇష్టారీతిగా వ్యవహరించి, వేలకోట్లు అప్పులు చేసి, నేడు జీతాలు ఇవ్వలేని స్థితికి జీహెచ్ఎంసీని తీసుకువచ్చారని ఆరోపించారు. తెలుగుదేశం పాలనతో క్లీన్ అండ్ గ్రీన్ సిటీ వంటి ఎన్నో అవార్డులు సాధించిన జీహెచ్ఎంసీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ఎంసీలో కోట్లాది రూపాయల అవినీతి అధికారులు ఎంతో మంది ఉన్నప్పటికీ వారిపై చర్యలు లేవని, అడిషనల్ కమీషనర్ పదవీ విరమణ తరువాత కూడా గత మూడు సంవత్సరాలుగా డిప్యూటేషన్‌పై అదే పదవిని అంటిపెట్టుకుని పైరవీలు సాగిస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం సమీపించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం విచారకరమని అన్నారు. ప్రజల నుండి ట్యాక్స్‌లు మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు కానీ ప్రజల సంక్షేమాన్ని మాత్రం పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక, శారీరక ఉల్లాసం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అంబర్‌పేటలో యోగా దినోత్సవ వేడుకల్లో విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త**

అంబర్‌పేట్ నియోజకవర్గంలోని అంబర్‌పేట్ ప్లే గ్రౌండ్‌లో గురువారం జరిగిన ఇన్స్టిట్యూట్ ఫర్ కల్చరల్ ట్రైనింగ్ ఫౌండేషన్, అంబర్‌పేట్ రికగ్నైజ్డ్ ఆర్గనైజేషన్ స్కూల్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ యోగా భారతదేశపు ప్రాచీన కళ అని, ఎన్నో వందల, వేల సంవత్సరాలుగా వస్తున్న కళ అని, మన జీవన వైవిధ్యాన్ని మార్చేసిందని తెలిపారు. శారీరకంగా, మానసికంగా ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు. యోగాను చిన్న పిల్లల నుండి మయసు మళ్లిన పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ తమ దినచర్యల్లో భాగంగా అభ్యసించవచ్చని, తన అనుభవపూర్వకంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్యనిర్వహకులను, ఇందులో పాల్గొన్న వాళ్లను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపల్ శ్రవణ్, రామ్మూర్తి, మధుసూదన్, రాజశేఖర్, డాక్టర్ సత్యరెడ్డి, ఐఎంసిటిఎఫ్ ప్రెసిడెంట్ కాంతారెడ్డి,మధుసుధన్, నిరంజన్ పాల్గొన్నారు.

## విద్యారంగంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి

### -సిఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు విజ్ఞప్తి

**హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త:** చాలాకాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యా నికి గురైందని అతి కీలకమైన ఈరంగంపై సమగ్రమైన సమీక్ష నిర్వహించి విద్యారంగాన్ని గాడిలో పెట్టాలని ఒప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని భావించినా ఆస్థాయిలో ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేక, ఉపాధ్యాయుల కొరత, వసతి గృహాల్లో నాణ్యతలేని ఆహారం వంటివి విద్యారంగాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. పదోన్నతులు బదిలీల విషయంలో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈనేపథ్యంలో రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిని కలిసేందుకు పలుమార్లు యత్నించినా ప్రయోజనం లేకుండా పోయిందని విచారణ వ్యక్తం చేశారు. ప్రజాపాలన అందిస్తామని ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజలను కలవకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇస్తే విద్యారంగం ఎలా ఉండాలో తన వంతుగా వివరిస్తానని చెప్పారు.

## రాజధానికి ధీటుగా మణికొండను అభివృద్ధి చేస్తాం : నరేందర్

**నార్సింగి, జూన 20 ప్రభాతవార్త :** రాజధాని హైదరాబాద్ మహా నగరానికి ధీటుగా మణికొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులంతా వివిధ అభివృద్ది పనుల కోసం ఏకగ్రవ తీర్మాణం చేశారు. సిసి రోడ్ల మరమ్మత్తుల కోసం 88.లక్షలు, బిటి రోడ్స్ కోసం రూ.50.లక్షలు, మ్యాన్‌హోల్స్ మరమ్మత్తుల కోసం 106.లక్షలు, ఎలక్ట్రికల్ వర్క్స్ కోసం రూ.45.లక్షలు, కమ్యూనిటీ హాల్స్ మిగులు పనుల కోసం 164.లక్షలు, ఎస్‌డబ్ల్యుడి కొత్త లైన్ల కోసం 245.లక్షలు, ఇతర పనుల కోసం 151.9లక్షల బడ్జెట్‌ను కేటాయించేందుకు కౌన్సిల్ సభ్యులంతా కలిసి తీర్మాణించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అధికారులు, సభ్యులందరి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమీషనర్ ప్రదీప్ కుమార్, టిపిఓ సంతోష్‌సింగ్, మేనేజర్ రమేష్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## దూద్‌బౌలిలో అత్యంత వైభవంగా 22 నుంచి 26 వరకు బ్రహ్మోత్సవాలు

**చార్మినార్,జూన్ 20 ప్రభాతవార్త :** దూద్‌బౌలి ఉందాబజార్‌లోని శ్రీ సిద్ది బుద్ధి సమేత గణపతి స్వామి మరియు శ్రీ సీతారామ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థానముల 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను జూన్ నెల 22 నుంచి 26 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని దేవాలయాల వంశ పారంపర్య ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాసాచారి తెలిపారు. 22వ తేదీన గణపతి హోమం,శ్రీ సరస్వతి అమ్మ వారికి నవకలశాలతో అభిషేకం,23వ తేదీన ధ్వజ కుంభ ఆరాధన,శ్రీ సీతారాముల కళ్యాణం, నిత్య పూర్ణాహుతి,24వ తేదీన శ్రీ శివ పార్వతుల కళ్యాణం,25వ తేదీన శ్రీ సిద్ది బుద్ధి సమేత గణపతి స్వామివారి కళ్యాణం,26వ తేదీన శ్రీ గణపతి స్వామి,శ్రీ సీతారామంజనేయ స్వామి వార్లకు 108 కలశములతో అభిషేకం తదితర కార్యక్రమాలు జరగనున్నాయని ఆయన తెలియజేశారు.బ్రహ్మోత్సవాలలో పలువురు ప్రముఖులు బ్రహ్మోత్సవాలలో పాల్గొంటున్నారని,భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి.దైవాగ్రహమునకు పాత్రులు కాగలరని శ్రీనివాసాచారి కోరారు.

## సీఎం సహాయనిధి ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



భార్గవ రాంరెడ్డికి ఎల్.ఓ.సీ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హయత్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతో దోహదం చేస్తోందని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని పవనగిరి కాలనీలో నివాసముండే భార్గవ రాంరెడ్డి కుమారుడు భరత్‌చంద్ర కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. అతనికి ఆపరేషన్ చేయాల్సి ఉండగా... ఆర్థిక పరిస్థితి బాగోలేని భార్గవ రాంరెడ్డి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 1.15 లక్షల రూపాయల ఎల్.ఓ.సీని మంజూరు చేయించారు. ఈమేరకు గురువారం సదరు చెక్కును ఆయన బాధితుడి తండ్రికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయనిధి ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘుమారెడ్డి పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలు పరిష్కరించాలని వినతి



జడ్‌సికి వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూన్ 20 ప్రభాతవార్త:** వనస్థలిపురం డివిజన్‌లోని కాలనీల సమస్యలపై కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జోనల్ కమిషనర్‌ను కలిసి కాలనీల సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న సమస్యలైన డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సరఫరాతోపాటు మెయిన్ వాల్స్ సమస్యలు, స్ట్రీట్ లైట్స్, పార్కు సమస్యలు గురించి జోనల్ కమిషనర్‌తో చర్చించి సమస్యలను పరిష్కరానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ, ఎఫ్‌సిఐ, మల్లికార్జునగర్, యశోదనగర్ తదితర కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నూతన గ్రానైట్ నిర్మాణ పనులు ప్రారంభం



నూతన గ్రానైట్ పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ఆవరణలోని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపము చుట్టూ ఉన్న పాత బండలతో వర్షాకాలంలో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురతున్నారు. దీంతో దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు తమ స్వంత ఖర్చుతో ఈ పాత బండల స్థానంలో నూతనంగా యాంటి స్కిడ్ గ్రానైట్ బండలు వేయించడానికి నిర్ణయం తీసుకోవడంతో పనుల ప్రారంభానికి ముందు దేవాలయ అర్యకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు మధుసాగర్, తిరుమలేష్, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మధుసూధన్‌రెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, ఆనంద్‌గౌడ్, సురేష్‌గౌడ్, యాదగిరి, కిరణ్ కుమార్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగు నివారణ మందును ప్రతి విద్యార్థి వేసుకోవాలి : కార్పొరేటర్ సుజాతానాయక్

**వనస్థలిపురం, జూన్ 20 ప్రభాతవార్త:** నులిపురుగుల నివారణకు ప్రభుత్వం సరఫరా చేసే నివారణ మందును ప్రతి విద్యార్థి వేసుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ కోరారు. డివిజన్ పరిధిలోని నందన వనం, భూపేష్‌గుప్తానగర్‌లోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు.

## సిద్ధాంతాల కోసం తపించిన రామోజీ : ఉప్పల

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** సమాజ హితానికి అక్షరాన్ని అంకితం చేసిన రామోజీ సిద్ధాంతాల కోసం పరితపించారని టీపీసీసీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. గురువారం ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో నాగోల్ కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు దివ్య సంస్మరణ సభ నిర్వహించగా రామోజీరావు చిత్రపటం ముందు జ్యోతి వెలిగించి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాంతాల కోసం, ఒత్తిళ్లకు తల ఒగ్గకుండా నిజాన్ని నిర్భయంగా రాసిన వ్యక్తి రామోజీరావు అంటూ ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు టి.ఉడయవర్లు, శ్రీనివాస్, ఆకృతి సుధాకర్, దైవజ్ఞశర్మ, ఉప్పల స్వప్న, భాగ్యలక్ష్మి, మంజుల, సర్వాచారి, హర్ష, శివ పాల్గొన్నారు.

## రూ. 40లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు



కార్పొరేటర్ శాంతిశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీ వాసులు

**నాచారం, జూన్ 20 ప్రభాతవార్త:** నాచారం కార్తికేయనగర్ రోడ్డునెం.9,10లో రూ. 40లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు కార్పొరేటర్ శాంతి శేఖర్ పేర్కొన్నారు. గత కొంత కాలంగా కార్తికేయనగర్‌లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని సీసీ రోడ్లను వేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కోరడంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ రూ. 40లక్షలను మంజూరు చేయించారు. వెంటనే పనులను ప్రారంభించాలని కార్పొరేటర్‌ను కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ కాలనీ వాసులు అప్సర్, మోహినుద్దీన్, మల్లారెడ్డి, దేవేందర్, కిషోర్, కులకర్ణి, బాలకిషన్, సతీష్, శ్రీనివాస్ రావు తధితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



విద్యార్థులకు మందులు వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి

**ఉప్పల్, జూన్ 20 ప్రభాతవార్త :** విద్యార్థులకు విధిగా నులి పురుగుల నివారణ మందులు వేయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాది నుంచి 19 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు నులి పురుగుల నివారణ కోసం మందులు వేయించాలని సూచించారు. ఉప్పల్ వైద్యాధికారి డా.సౌందర్యలత, సూపర్ వైజర్ బోగ ప్రకాష్‌లు మాట్లాడుతూ పిల్లలు, కౌమార దశలో ఉన్న వారిలో సాధారణంగా పరాన్న జీవి పేగు పురుగులు అని పిలువబడే పాయిల్ ట్రాన్స్ మిటెట్ హెల్మన్స్ యొక్క ప్రాబల్యాన్ని తగ్గించేందుకు మందులు వేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న, మెడికల్ ఆఫీసర్ సౌందర్యలత, ప్రధానోపాధ్యాయురాలు లత, డిఇ చందన, బిఆర్ఎస్‌నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



విద్యార్థులకు నులిపురుగుల మందు వేస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. అంతర్జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శివమ్మా నగర్‌కాలనీ, కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల నిర్మూలన మాత్రలను కార్పొరేటర్ విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరాల పిల్లలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ నులి పురుగుల నిర్మూలన మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఎటువంటి బ్యాక్టీరియాలు సోకకుండా ఆరోగ్యంగా దృఢంగా వుండటానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, డాక్టర్ అరవింద్, పాఠశాల హెడ్మాస్టర్ విజేందర్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, శ్రీనివాస్, శివామ్మనగర్‌కాలనీ అధ్యక్షుడు రవినాయక్, ఏఎన్ఎం కృష్ణవేణి, కమల, వెంకటమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్‌రెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేట సలీంనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్స్‌కు సుదీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న నాలు డిఎలను మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీమేరకు సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత కలిగిన పెండింగ్, డిఎ, డిఆర్‌లను వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రావాలని కోరుకోవడం జరిగిందని, ఆ మేరకు మా వంతు సహాయ సహకారం అందించమన్నారు. ప్రభుత్వం ప్రజల ఆశలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తుందని ముఖ్యంగా ఉద్యోగులు, పెన్షనర్లపట్ల సానుకూలంగా, ఫ్రెండ్లీగా వ్యవహరిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారని ఆయన గుర్తు చేసారు. ఈ నెల 21వ తేదీన జరుగనున్న క్యాబినేట్ సమావేశంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఈ నెల 21వ తేదీన జరుగునున్న క్యాబినేట్ సమావేశంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు రావాల్సిన నాలుగ డిఎ, డిఆర్‌ల గురించి సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ చోళ ఓంప్రకాష్‌యాదవ్, కోశాధికారి గోరంట్ల ప్రసాద్, సహాధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు, గౌరవాధ్యక్షుడు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు మోహన్‌సింగ్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా చంపాపేటలోని మండల పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంచిరెడ్డి అనంతరెడ్డి ఇతర ఉపాధ్యాయులతో కలసి పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ ట్యాబ్లెట్స్‌ను వేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాలు కలిగిన పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, సుధేష్ణ, అజిత, రజిత, వెంకటదేవి, జ్యోతి, రాంరెడ్డి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎంహెచ్ గుప్తా పాఠశాలలో...** జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్‌లోని ఎంహెచ్ గుప్తా పాఠశాలలోని విద్యార్థినులకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి నులిపురుగుల నివారణ ట్యాబ్లెట్స్‌ను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కౌసర్ తబసుమ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలు పరిష్కరించాలి : పవన్

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** డివిజన్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. సరూర్‌నగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో గురువారం డివిజన్ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను కలిసిన కార్పొరేటర్ డివిజన్లో ఉన్నటువంటి వివిధ సమస్యలను వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్స్‌డ్రైనేజీ పనులు, రోడ్డు సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జలమండలి అధికారులు డ్రైనేజ్‌లైన్ కోసం రోడ్ అంతా తవ్వేసి పని ఐపోగానే ప్యాచ్‌వర్క్ చేయడం లేదనీ జలమండలి అధికారులతో మాట్లాడి ప్యాచ్‌వర్క్ చేసేలా చూడాలని ప్రజలకు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించారు.

## డివిజన్లో వేగవంతంగా అభివృద్ధి : చింతల

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా అభివృద్ధి చేస్తామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లోని ఫతుల్లగూడలో సుమారు రూ.2లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీలైన్స్ పనులకు గురువారం కార్పొరేటర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే డ్రైనేజీ లైన్స్ నాణ్యత పరిణామాలలో నిర్మించాలని అన్నారు. నిర్మాణం విషయంలో అలసత్వం విడాలన్నారు. కాలనీ వాసులకు ఏ ఇబ్బంది కలగకుండా భారీ వర్షాలు రాకముందే తొందరగా డ్రైనేజీలైన్స్ పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అర్చన, సూపర్వైజర్ రమేష్, నాయకులు నరేందర్‌రెడ్డి, సరస్వతి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పేదలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో లబ్ది : ఎమ్మెల్యే బలాల



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పేదమహిళలకు లబ్ది చేకూరుతుందని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అంబర్ మండలానికి చెందిన 72మంది లబ్దిదారులకు షాదిముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమకోసం ఎంతో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు శ్రీకాంత్, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగు మందుల పంపిణి



విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తున్న మేయర్ పారిజాత



విద్యార్థికి అల్బెండోజల్ మందులు వేస్తున్న మీర్‌పేట్ మేయర్ దుర్గ

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో గురువారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రంగూడ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, గొరిగె అయిలమ్మ, హెల్త్ ఆఫీసర్ సిహెచ్ నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

**సిఎల్ఆర్ జడ్పీ స్కూల్‌లో...** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నులి పురుగుల నివారణకు సంబంధించిన అల్బెండోజల్ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. బాలాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ విద్యార్థులకు అల్బెండోజల్ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ అంజన్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్, లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు సరళాదేవి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ శాలిని, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కార్పొరేటర్ పన్నాల

**నాచారం, జూన్ 20 ప్రభాతవార్త:** డివిజన్‌లో నెలకొన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సూచించారు. నెహ్రూనగర్ కాలనీ బ్లాక్...3లో నెల కొన్న సమస్యలను తెలుసుకునేందుకు గురువారం కార్పొరేటర్ అధికారులో కాలిసి పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ స్థంబాల సమస్యలను స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిని వెంటనే పరిష్కరించాలని డీడీ రూపా, ఏఈ శ్రవంతి, జలమండలి మేనేజర్ వేణుగోపాల్‌కు సూచించడం జరిగిందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్‌పెక్టర్లతో పాటు కాలనీవాసులు బోదాసు లక్ష్మినారాయణ, తండా వాసుగౌడ్, బుచ్చన్న, రామంజి, బాసిత్ ఖాన్, రాజేష్, మురళి, రాము, సుధాకర్, శ్రీనివాస్, మెండ రఘు, కుమార్ తధితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లో జిఓ 317 అలోకేషన్స్ పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టిగారియా

**సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** గిరిజన గురుకులాల్లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరిస్తూ జిఓ 317ను అమలు చేస్తూ నూతన జోన్స్ ప్రకారం ఉద్యోగుల అలోకేషన్స్‌ను పూర్తి చేసి ఉత్తర్వులు జారీ చేయడంతో తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇన్సిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టిగారియా) అధ్యక్షుడు మామిడి నారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మధుసూధన్‌లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పౌజ్ కేసులకు న్యాయం చేసినట్లుగానే సెంట్రల్ గవర్నమెంట్ స్పౌజ్, పబ్లిక్ సెక్టార్ వారి గ్రీవెన్స్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని వారు కోరారు. పిహెచ్ కేటగిరి, సింగిల్ ఉమెన్, డివోర్స్, అన్ మ్యారీడ్, మెడికల్ కేసుల వారి గ్రీవెన్స్‌ను పరిగణలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిగారియా నాయకులు గణేష్, నర్సింహులు, జనార్ధన్, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వరదనీరు నిల్వకుండా చర్యలు : కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి



రోడ్డుపై నిల్వ ఉన్న వరదనీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేత, జడ్‌సి వెంకన్న

**సైదాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** వర్షం పడినప్పుడు రోడ్లపై వరదనీరు నిల్వకుండా చర్యలు తీసకుంటామని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. ఆర్టీసి కాలనీ చౌరస్తా వద్ద వరదనీరు నిల్వ ఉంటుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పరిసర కాలనీవాసులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయడంతో గురువారం జోనల్ కమీషనర్ వెంకన్నతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, ఇఇ ఏకాంబరం, ఎఇ అన్సారీ, కాలనీవాసులు దేవేందర్‌రెడ్డి, విజయ్ కుమార్, మహేందర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలే మా ఎజెండా : మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయంజాల్, జూన్ 20 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలే మా ఎజెండా అని, అన్నీ వార్డులలో అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాగన్నగూడ వార్డు కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో 24 అంశాలకు ఆమోదం తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి అందజేసే రక్షక పరికరాలు, దుస్తులు, వాహనాల మరమ్మత్తులు, జంతువుల నియంత్రణ, వివిధ వార్డులలో యుజిడి నిర్వహణ, రోడ్డు మరమ్మతు, నీటి సరఫరా వంటి పనులకు ఆమోదం తెలిపారు. నిరూపయోగంగా ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ ట్యాంకులు తొలగింపు, ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్లు మరమ్మత్తులు, సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తం, వీధి లైట్ల సమస్యలు, చికెన్ వ్యర్థాలను వేలం వేయుట, మెరుగైన పారిశుధ్య నిర్వహణ, 24 వార్డులలో పెండింగ్‌లో ఉన్న పలు పనులకు త్వరితగతిన పూర్తి చేసేందుకు తీసుకోవలసిన చర్యలు వంటి అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్‌పర్సన్ హరిత ధనరాజ్‌గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, సీనియర్ అకౌంటెంట్ ఉషారాణి, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్యనగర్‌లో రోడ్డు పనుల పరిశీలన : మేయర్

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** గుర్రంగూడ ఆదిత్యనగర్ రోడ్డు నిర్మాణ పనులను ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయించాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధికారులకు సూచించారు. హెచ్ఎండిఎ నిధులతో ఆదిత యనగర్‌లో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను గురువారం ఆమె పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, డిఇఇ యాదయ్య, ఎఇఇ వినీల్ గౌడ్ తదితరులతో కలిసి పరిశీలించిన ఆమె పలు సూచనలు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్, గుర్రంగూడ మాజీ పర్సన్ ఇంఛార్జి జక్కిడి జంగారెడ్డి, కాలనీ అధ్యక్షుడు పుట్టగళ్ళ రవీందర్‌తో పాటు కాలనీవాసులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## యోగా డే సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, యోగ గురువు ఇస్మాయిల్

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలోని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంపు కార్యాలయంలో గురువారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ యోగా గురువు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించే యోగా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన పోస్టర్ను శ్రీనివాస్ గుప్తా ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న యాదాద్రి భువనగిరి జిల్లా అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29న కొత్తపేటలోని కన్యకపరమేశ్వరి దేవాలయంలో జరిగే దత్తత్రేయ వ్రతము జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పోతుంగటి ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చందన ఆసుపత్రి ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంప్

**వనస్థలిపురం, జూన్ 20 ప్రభాతవార్త:** బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ సాయిబాబా మందిరంలోని ప్రాంగణంలో వైదేహినగర్ నార్త్ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయిస్థలి సంయుక్త ఆధ్వర్యంలో చందన హాస్పిటల్ ఎండి చందన సహాయ సహకారాలతో ఉచిత బిపి షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత పరీక్షలను కాలనీవాసులు, భక్తులు, విద్యుత్, జలమండలి, పారిశుద్ధ సిబ్బంది, కార్మికులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ ప్రాంగణంలో చాలా సంఖ్యలో ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అనంతరం హాస్పిటల్ ఎండి చందనను కాలనీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందన హాస్పిటల్స్ డాక్టర్ ప్రమోద్, సిబ్బంది, సభ్యులు నాగరాజు, రాజేందర్‌రెడ్డి, వేణుగోపాల్, సాగర్, విద్యాసాగర్, శేషారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో నులి పురుగుల దినోత్సవం

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** జాతీయ నులీపురుగుల దినోత్సవం పురస్కరించుకొని నాగోల్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ నిలిపురుగుల మందులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 19 ఏళ్లలోపు పిల్లలపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని, తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి అనారోగ్యం పాలవుతారన్నారు. 19 ఏళ్లలోపు పిల్లలకు ప్రతి సంవత్సరం ఒకసారి అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, సరస్వతి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్‌రెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేట సలీంనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్స్‌కు సుదీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న నాలు డిఎలను మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీమేరకు సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత కలిగిన పెండింగ్, డిఎ, డిఆర్‌లను వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రావాలని కోరుకోవడం జరిగిందని, ఆ మేరకు మా వంతు సహాయ సహకారం అందించమన్నారు. ప్రభుత్వం ప్రజల ఆశలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తుందని ముఖ్యంగా ఉద్యోగులు, పెన్షనర్లపట్ల సానుకూలంగా, ఫ్రెండ్లీగా వ్యవహరిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారని ఆయన గుర్తు చేసారు. ఈ నెల 21వ తేదీన జరుగనున్న క్యాబినేట్ సమావేశంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఈ నెల 21వ తేదీన జరుగునున్న క్యాబినేట్ సమావేశంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు రావాల్సిన నాలుగ డిఎ, డిఆర్‌ల గురించి సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చోళ ఓంప్రకాష్‌యాదవ్, ప్రసాద్, మదన్‌మోహన్ రావు, కృష్ణమూర్తి, మోహన్‌సింగ్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.